
www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 9 మార్చి 2023







# ఉపాధ్యాయుల గొంతుకనవుతా..!

**ఒకటి కాదు...రెండు కాదు...నలబై ఏళ్ల ఉద్యమ చరిత్ర..1986లో విద్యార్థి నాయకుడుగా ఆయన ప్రస్థానం ప్రారంభమైంది. 36 ఏళ్లుగా ఉపాధ్యాయునిగా, ఉద్యమ నేతగా సుపరిచితుడు..యుటిఎఫ్‌లో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిగా అంచలంచెలుగా ఎదిగిన నేపథ్యం..ఉపాధ్యాయునికి ఎక్కడ సమస్య ఉంటే అక్కడ రక్షణగా నిలిచే ఆయన ఇప్పుడు తమ ప్రతినిధిగా శాసనమండలిలో గళం విప్పేందుకు ముందుకొచ్చారు.. తూర్పు రాయలసీమ పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న పి.బాబురెడ్డి రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమానికి సుపరిచతమైన పేరు. తనను గెలిపిస్తే మండలిలో ఉపాధ్యాయులు గొంతుకునవుతానని చెప్పారు. టీచర్లను నోట్లతో కొనుగోలు చేయలేరని, పోరాటాలతో హక్కుల సాధనకు ముందుకు వెళతానని చెప్పారు. " ప్రజాశక్తి"తో ప్రత్యేకంగా మాట్లాడారు...**

- ○టీచర్లను మభ్యపెట్టలేరు
- ○మండలిలోనూ, బయట పోరాటమే
- ○పోరాటాలతోనే అనేక హక్కులు సాధించాం
- ○పిడిఎఫ్ టీచర్ అభ్యర్థి పి.బాబురెడ్డి

**ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి**

**ప్రశ్న-** పిడిఎఫ్ టీచర్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.. ఉపాధ్యాయుల సమస్యలు ఏమిటి ? వాటి పరిష్కారానికి మీరేమంటారు..?

**జ-** మార్చి 13 జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో టీచర్ అభ్యర్థిగా నేను, గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా మీగడ వెంకటేశ్వరరెడ్డి పోటీ చేస్తున్నాం. మూడుసార్లు ఇక్కడ నుంచి అందరి సహకారంతో పిడిఎఫ్ అభ్యర్థులు విజయం సాధించారు. రాబోయే ఎన్నికల్లో విద్యా రంగం, అందులో పనిచేసే ఉపాధ్యాయులు, అధ్యాపకులు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు, నిరుద్యోగుల ఇబ్బందులు, విద్యా రంగం పరిణామాల పై చర్చించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం వల్ల ఆరు రకాల పాఠశాలలను తీసుకొచ్చింది. ఈ విధానం వల్ల పాఠశాలలు మూతపడుతున్నాయి. భవిష్యత్తులో పేద పిల్లలకు విద్య దూరమవుతోంది. పాఠశాలల్లో ఇంటర్ విద్యను ప్రవేశపెడుతున్నారు. ఎవరితో చర్చించకుండా ఇంటర్మీడియట్ బోర్డును మూతవేయాలని ఏకపక్షంగా నిర్ణయం తీసుకోనున్నారు.ఇంటర్మీడియట్‌లో పనిచేసే లెక్చరర్స్, కాంట్రాక్టు లెక్చరర్స్‌ను ఏం చేస్తారోననే ఆందోళన అందరిలో ఉంది.

**ప్రశ్న-** విద్యారంగంలోని సమస్యలేమిటీ..?

**జ-** విద్యా రంగంలోని ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ప్రధానంగా గత పిఆర్‌సిలో ఐఆర్ కంటే తక్కువ ఫిట్‌మెంట్ ఇవ్వడం వల్ల వేలాది రూపాయలు ప్రతి ఒక్కరూ నష్టపోయారు. ఇప్పటికీ అరియర్ రాలేదు. రిటైర్‌మెంట్ నాటికి ఇస్తామడం విడ్డూరంగా ఉంది. డిఎ ఇవ్వ కుండా ఇచ్చినట్లు చూపారు. తీవ్రంగా నష్టపోయాం. కొత్త డిఎలు పెండింగ్ ఉన్నాయి. 2023 జులై 1కి కొత్త 12 పిఆర్‌సి వేయాల్సి ఉంది. కమిటీ వేయాల్సి ఉంది. ప్రభుత్వం ఏం చర్యలు తీసుకోవడం లేదు.

**ప్రశ్న-** సిపిఎస్ రద్దు కోసం ప్రభుత్వం హామీ ఇచ్చిందిగా ఏం జరిగింది...?

**జ-** యుటిఎఫ్, ఫ్యాప్టో ఇతర సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాపితంగా చేసిన పోరాటాల ఫలితంగా సిపిఎస్ విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ఎన్నికల హామీగానే మిగిలిపోయింది. అధికారంలోకి వచ్చిన వారంలో రద్దు చేస్తామన్నారు. జిపిఎస్ అనే మోసపూరితమైన విధానం తీసుకొచ్చారు. సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ సాధించే వరకు మా పోరాటం కొనసాగుతుంది..

**ప్రశ్న-** ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అన్ని వసతులున్నాయా.? సరిపడా స్టాఫ్ ఉన్నారా ?

**జ-**ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో, యూనివర్సిటీలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు పోస్టులు వేలాది ఖాళీలున్నాయి. టీచింగ్, నాన్ టీచింగ్, ప్రొఫెసర్లతో సహ 50 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రతేడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పింది. కొత్త ప్రభుత్వం వచ్చినా ఇప్పటి వరకు ఒక్క డిఎస్‌సి వేయలేదు. విద్యార్థులు నష్టపోతున్నారు. 7లక్షల మంది నిరుద్యోగులు డిఎస్‌సి కోసం ఎదురుచూస్తున్నారు. రెగ్యులర్ పోస్టుల భర్తీ చేయడం మానేశారు. కాలేజీలు, గురుకులాలు, యూనివర్సిటీలు, కెజిబివి, మోడల్ స్కూళ్లలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, పార్ట్‌టైమ్, గెస్ట్ ఫ్యాకల్టీ, వంటి ముచ్చటైన పేర్లతో నింపుతున్నారు. అతి తక్కువ జీతాలతో శ్రమ దోపిడీ చేస్తున్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు భద్రతలేదు. కనీస వేతనం లేదు. వీరిని రెగ్యులర్ చేయాలి.అప్పటి వరకూ మినిమం టైం స్కేల్ ఇవ్వాలి. ఎయిడెడ్ వ్యవస్థను మూసేశారు. వీరి సమస్యలను పరిష్కరించాలి. మున్సిపల్, కార్పొరేషన్‌లో వేలాది మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వీరి విషయం లోనూ నిర్లక్ష్యం జరుగుతోంది. మూడేళ్ల నుంచి ఒక్క సమస్య పరిష్కారం కాలేదు.



పి బాబురెడ్డి,
పిడిఎఫ్ ఎంఎల్‌సి ఉపాధ్యాయ అభ్యర్థి

**ప్రశ్న-** మూడు సార్లు పిడిఎఫ్ అభ్యర్థులు గెలిచారు.ఏం చేశారని కొందరు విమర్శిస్తున్నారు. మీరేమంటారు..?

**జ-** తూర్పు రాయల సీమ నియోజకవర్గంలో మూడు సార్లు టీచర్స్, గ్రాడ్యుయేట్ స్థానాల్లో పిడిఎఫ్ అభ్యర్థులు విజయం సాధించారు. మండలిలో అనేక ప్రజా సమస్యలతోపాటు, ఉపాధ్యాయ, ఉద్యోగ, నిరుద్యోగ సమస్యలపై గళమెత్తాం. పిఆర్‌సి. సిపిఎస్ రద్దు కోసం జరిగిన పోరాటంలో మా ఎంఎల్‌సిలు చేసిన పోరాటం రాష్ట్రంలోని ప్రజలందరికీ తెలుసు. మండలిలోనూ, బయట సంఘాలతో కలిసి పోరాటాల్లో ఉన్నారు. పాఠశాలల మూసివేతను అడ్డుకున్నారు. కళాశాలల్లోని రెగ్యులర్, కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేశారు. కెజిబివి, మోడల్ స్కూల్స్, మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై ఎంతో కృషిచేశారు. కొందరు అభ్యర్థులు విష ప్రచారం చేస్తున్నారు. ఏం చేశామో ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ తెలుసు. మేము మండలికి వెళితే ఉద్యోగ, ఉపాధ్యాయులకే కాదు పేదలు, కష్టజీవులు, సమస్యలతో బాధపడే అందరి గొంతుకగా మేం నిలబడతాం.

**ప్రశ్న-** ప్రచారం ఏలా సాగింది. ప్రయివేటు ఉపాధ్యాయులు ఓట్ల చేర్పించడంలో అక్రమాలు జరిగాయని ప్రచారం ఉంది. ?

**జ-** ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులతోపాటు, ప్రయివేటు ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించడం శుభ పరిణామం. గతంలో ఉన్న నిబంధనలు సడలింపు వల్ల అర్హులకు అవకాశం వచ్చింది. కొందరు అర్హత లేని వారిని ఓటర్లుగా చేర్పించారని పత్రికల్లో వార్తలు వచ్చింది. ఉపాధ్యాయుల సమస్యలపై పనిచేసే వారిని ఎన్నుకోవడం వల్ల న్యాయం జరుగుతుంది. అధికార పార్టీకి చెందిన కొందరు బహుమతులు, డబ్బులతో ఉపాధ్యాయులను కొనుగోలు చేయాలని చూస్తున్నారు. ఈ నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు, అధ్యాపకులు, గ్రాడ్యుయేట్లు ఎంతో చైతన్యం కలిగినవారు. వారిని ఎవరూ కొనుగోలు చేయలేరు. మూడు జిల్లాల్లో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాం. అందరూ మాతోనే ఉన్నారు. పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, మోడల్ స్కూల్స్, కెజిబివిలు, గురుకులాలు, మున్సిపల్, ఎయిడెడ్, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, గెస్ట్, పార్ట్‌టైం, ఉపాధ్యాయులు, అధ్యాపకులతో పాటు ప్రయివేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు వారి సంఘాలు పెద్ద సంఖ్యలో మాకు మద్దతు తెలియజేశారు. పిడిఎఫ్ విజయంపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. ఎన్నికల కమిషన్ ఎన్నికలు సజావుగా జరిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అందరి సహకారంతో శాసన మండలి సభ్యులుగా ఎన్నికైతే అందరి సమస్యల పరిష్కారం కోసం ఆయా సంఘాలు చేసే పోరాటాలతో కలిసి పోరాడుతాం.చట్టసభలో ప్రజా సమస్యలపై వాణిని వినిపిస్తాం. అందరికీ అందుబాటులో ఉంటాం.

### ప్రజా సమస్యలపై ప్రశ్నించే

## పిడిఎఫ్ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు

### కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి



మాట్లాడుతున్న అంద్ర మాల్యాద్రి

**ప్రజాశక్తి -కందుకూరు**

ఉద్యోగులు, కార్మికులు, దళితులు, రైతులు, ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం ఆ సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిని వేదికగా చేసుకొని వాటిని ప్రస్తావించి, పరిష్కారానికి ప్రయత్నించే పిడిఎఫ్ అభ్యర్థులకు ప్రజా సంఘాల తరపున పూర్తిస్థాయి మద్దతు ప్రకటిస్తున్నామని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి తెలిపారు. బుధవారం కందుకూరులోని యుటిఎఫ్ కార్యాలయంలో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గడచిన నాలుగేళ్ల కాలంలో ఉద్యోగ, కార్మిక, ఉపాధ్యాయ, ప్రజా సమస్యలు పరిష్కరించిన దాఖలాలు నామమాత్రమేనన్నారు. అది .కారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్‌ని రద్దు చేస్తామని చెప్పి మాట తప్పిన ప్రభుత్వం ఇదేనని గుర్తు చేశారు. ఖాళీ పోస్టులు భర్తీ చేయలేదన్నారు. ఎస్.సి ఎస్.టి బ్యాక్ లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికి వాటిని భర్తీ చెయ్యలేదన్నారు. కార్మిక,ఉద్యోగ,దళిత వ్యతిరేక విధానాలను అమలు జరుపుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి పట్టభద్రులను ఓటు అడిగే నైతిక హక్కు వైసిపికి లేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, రైతులు, దళితులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అండగా నిలిచింది పిడిఎఫ్ సభ్యులేనని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 13న జరుగుతున్న శాసనమండలి ఎన్నికలలో తూర్పు రాయలసీమ నియోజకవర్గ ఉపాధ్యాయ పిడిఎఫ్ అభ్యర్థి పి బాబురెడ్డి, పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ,పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రులు అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, బి నాగరాజు, ఉత్తరాంధ్ర పట్టభద్రులు అభ్యర్థి డాక్టర్ కొరడ్ల రమాప్రభలకి తమ ప్రధమ ప్రాధాన్యత ఓటును టీచర్లు, ఉద్యోగులు, దళితులు, పట్టభద్రులు అందరూ వేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు నెల్లూరు జిల్లా నాయకులు జీవీబీ కుమార్, ఉలవపాడు మండల కార్యదర్శి ఎస్.డి గౌస్ బాషా, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు గుండ్లతోటి మాధవమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం కందుకూరు మండల నాయకులు డిఎం రాయుడు పాల్గొన్నారు.

## డాక్టర్ శశికాంత్‌కు ఉద్యోగోన్నతి

**నెల్లూరు :**ఎసిఎస్ఆర్ ప్రభుత్వ వైద్యకళాశాలలో ఫోరెన్సిక్ నిపుణులుగా సేవలందిస్తున్న డా.శశికాంత్ ఉద్యోగోన్నతి పై ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. మెడికల్ అండ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కౌన్సిలింగ్ నిర్వహించి గుంటూరు జి జి హెచ్ ప్రొఫెసర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డా.శశికాంత్ ఏ.సి. సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గాను, కడప రిమ్స్ లో అసోసియేట్ ప్రొఫెసర్ గాను సేవలందించి ఉన్నారు. ప్రస్తుతం ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## కృష్ణపట్నం పోర్టులో భద్రత వారోత్సవాలు

**ప్రజాశక్తి-నెల్లూరు :** ఆదాని కష్ణపట్నం పోర్ట్ ఉద్యోగులు కార్మికులు ఎల్లప్పుడూ భద్రతతో మెలగాలని ఆదాని కష్ణపట్నం పోర్టు సి ఓ ఓ సంజయ్ కొత్త పేర్కొన్నారు. ఆదాని కష్ణపట్నం పోర్టులో భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన ర్యాలీని ఆయన జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రత వారోత్సవాలలో మాత్రమే భద్రత గా ఉండడం కాదని ఎల్లవేళలా భద్రతతో మెలగాలని ఆయన ఉద్యోగులకు కార్మికులకు సూచించారు. అదాని కష్ణపట్నం పోర్టులో భద్రతతో పాటు పర్యావరణ పరి రక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. భద్రతా వారోత్సవాల ఐదు కిలోమీటర్ల ర్యాలీలో ఉద్యోగులు కార్మికులు ఉత్సాహంగా పాల్గొన్నారు .ప్రతి ఒక్కరూ భద్రతా చర్యలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ సేఫ్టీ హెడ్ రామకష్ణ వివిధ విభాగాల హెచ్ ఓ డి లు ఉద్యోగులు పాల్గొన్నారు.



## 'మెడికవర్' హెల్త్ ప్యాకేజీ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-నెల్లూరు:**అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని మెడికవర్ హాస్పిటల్స్ ఆవరణంలో ప్రత్యేక ప్యాకేజీ ని మహిళా డాక్టర్స్ చేతుల మీదుగా మెడికవర్ హాస్పిటల్ వారు ప్యాకేజీ పోస్టర్‌ను మహిళ టీచర్స్ కి కూడా ప్రత్యేక ఉచిత ప్యాకేజీని ప్రకటించారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 31వ తేది వరకు మహిళలకు రూ.5 వేలు విలువ చేసే పరీక్షలు కేవలం రూ.600లకే నిర్వహిస్తామన్నట్లు ప్రకటించారు. డాక్టర్ హిమ బిందు రేడియాలజీస్ట్, డాక్టర్ ఆర్ ప్రియ రేడియేషన్ ఆం కాలజీస్ట్ డాక్టర్ కె నిషిత రేడియాలజీస్ట్,డాక్టర్ సాహిత్య ఎమర్జెన్సీ మెడిసిన్ , డాక్టర్ హిమ బిందు ఎమర్జెన్సీ మెడిసిన్, డాక్టర్ శ్రీజ అనస్థీషియా,డాక్టర్ భావన అనస్తేషియ, సెంటర్ హెడ్ డాక్టర్ గణేష్, మార్కెటింగ్ రీజనల్ హెడ్ ఉదయ్ భాస్కర్, హెచ్ ఆర్ మల్లేష్ ఉన్నారు.

## సర్వేపల్లిలో 'కాకాణి' అరాచకత్వం : సోమిరెడ్డి

**వెంకటాచలం :** మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరాచకత్వానికి పాల్పడుతున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు విమర్శించారు. వెంకటాచలంలోని టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జంగాలపల్లి రాజగోపాల్‌పై అన్యాయంగా హత్యాయత్నం కేసు బనాయించి కుటుం బసభ్యులను మానసిక వేదనకు గురిచేశారన్నారు. రోజుకు ఒక్క కేసైనా పెట్టందే ఆయనకు నిద్ర పట్టదన్నారు. మహిళా దినోత్సవం రోజున మహిళా అధికారి అయిన సోషల్ వెల్ఫేర్ డీడీని సరెండర్ చేసి అవమానించారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి భయంతో కోట్లు కుమ్మరించడానికి సిద్ధమైపోయా రన్నారు.16 ఎకరాల గుంటల్లోని రొయ్యలను సముద్రం పాలుజేసే వరకు తోడేరు రెడ్డికి నిద్రపట్టలేదని ఎద్దేవా చేశారు. మండల టిడిపి అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్, పార్లమెంటరీ తెలుగు యువత ఉపాధ్యక్షుడు వేణు, చక్రధర్, టిడిపి మండల నాయకుడు సురేంద్ర పాల్గొన్నారు.



## 'సోమిరెడ్డి'ని నమ్మొద్దు : వైసిపి

**ప్రజాశక్తి -వెంకటాచలం :** మహాభారతంలో శకుని వంటి వారు టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అని వైసిపి జిల్లా జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకట శేషయ్య విమర్శించారు. మండలంలోని వైసిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సోమిరెడ్డి సామాజికవర్గాల మధ్య చిచ్చుపెట్టి సోమిరెడ్డి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. గతంలో జెడ్పిటిసిగా ఉన్న తనపై సోమిరెడ్డి చిన్నచూపుతో తప్పుడు కేసులు పెట్టించారన్నారు. ప్రస్తుత టిడిపి మండల అధ్యక్షుడు రాజా యాదవ్ కాంగ్రెస్ లో ఉన్నప్పుడు సోమిరెడ్డి నానా ఇబ్బందులు పెట్టిన విషయం మర్చిపోయినట్లు ఉందన్నారు. సోమిరెడ్డి మాటలను నమ్మాల్సిన అవసరం లేదన్నారు. అడపాల ఏడుకొండలు ఉప్పు బూపయ్య రాపూర్ అంకయ్య చెంచు కష్ణ నరసయ్య మందకష్ణ నరేష్ నాయుడు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచలకోనలో కలెక్టర్ పూజలు

**రాపూరు :** పెంచలకోన క్షేత్రంలో ఉన్న పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాన్ని కలెక్టర్ చక్రధర్ బాబు, జిల్లా అటవీశాఖ అధికారి చంద్రశేఖర్ సం దర్శిం చారు. అనంతరం ఆయన పెంచలకోన క్షేత్రానికి కేటాయించిన 200 ఎకరాలకు సంబంధించి రెవెన్యూ రికార్డులో నమోదు చేసిన భూముల పత్రాలను ఆలయ ధర్మకర్త మండల చైర్మన్, సహాయ కమిషనర్ కార్యనిర్వహణాధికారి అందజేశారు.

## నేటి నుంచి పొగాకు కొనుగోళ్లు

**ప్రజాశక్తి -కందుకూరు :**పట్టణంలోని కనిగిరి రోడ్డులో ఉన్న 26వ పొగాకు వేలం కేంద్రంలో కొనుగోళ్లు గురువారం ప్రారంభవుతాయని పొగాకు 26వ ఎఎస్ చెన్ రామ్ మీనా తెలిపారు. ఉదయం 8గంటలకు పూజా కార్యక్రమం, 9:15 నిమిషాలకు జరుగుతాయని ఆయన తెలిపారు. కందుకూరు పట్టణం పామూరు రోడ్‌లో ఉన్న 27వ పొగాకు వేలం కేంద్రంలో కొనుగోల్లు గురువారం ప్రారంభవుతాయని 27వ పొగాకు వేలం కేంద్రం ఆధికారి కె రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

## లక్ష్మీదేవి జయంతి ఉత్సవం

**ప్రజాశక్తి -కందుకూరు :** కందుకూరు పెద్ద బజారులో శ్రీ కోదండ రామాలయంలో ఉన్న శ్రీ లక్ష్మీ అమ్మవారి ఆలయంలో అమ్మవారి జయంతి ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చక స్వామి రామచంద్రాచార్యుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ అమ్మవారికి అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా కళ్యాణోత్సవం

**ప్రజాశక్తి -ఉలవపాడు :** ఉలవపాడు పంచాయతీలోని కరేడులో నూతనంగా నిర్మించిన శ్రీకష్ణ దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్ఠ, స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమాలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నా ప్రసాద్, నాయకులు పోలుబోయిన శ్రీనివాసులు, చిట్టా బంగారురెడ్డి, మెట్టా శ్రీనివాసరెడ్డి, వెంకయ్య, శ్రీని వాసులు,కొల్లి వెంకటరమణ, రేగలగడ్డ శ్రీనివాసులు, మల్లవరపు వెంకటరావు, పోలిరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**నెల్లూరు :** సంపూర్ణ మహిళా సాధి కారత వైపు రాష్ట్ర అడుగులు వేస్తుందని పలువురు వక్తలు అభిప్రా యపడ్డారు. బుధవారం బపిజిఈఎ మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. మహిళా విభాగం జిల్లా చైర్మన్ విజయనిర్మల, కన్వీనర్ జె. సుజాతా బాయి నిర్వహణలో చేపట్టిన ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిధులుగా కోవూరు ప్రిన్సి పల్ జూనియర్ సివిల్ జడ్జి వై జె పద్మశ్రీ ,వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ దివ్య ప్రత్యూష హాజరుకాగా విశిష్ట అతి ధులుగా ఎపిజిఈఎ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు సులోచన హాజరైయ్యారు.

. **కృష్ణపట్నం పోర్టులో :** అదాని కష్ణపట్నం పోర్ట్ బుధవారం ఉదయం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. పోర్ట్ లోని మహిళ ఉద్యోగులు కార్మికులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించి విజేతలైన వారికి ఆదాని కష్ణపట్నం పోర్టు సి ఓ ఓ సంజయ్ కొత్త బహుమతులు ప్రధానం చేశారు

**మన్నూర్‌భవన్‌లో ..**స్థానిక వేదాయపాళెం ప్రాంతంలోని మన్సూర్ భవన్‌లో రూరల్ ఐద్వా , సిఐటియు , శ్రామిక మహిళా కమిటీల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వేడుకలకు ఎస్ వరలక్ష్మి అధ్యక్షత వహించారు. ఇటీవల మృతి చెందిన జిల్లా ప్రజా ఉద్యమ నిర్మాత జెక్కా వెంకయ్య సతీమణి జెక్కా పార్వతమ్మ చిత్రపటానికి ప్రముఖ మహిళా న్యాయవాది జెక్కా శేషమ్మ గారిచేత పూలమాల వేయించి నివాళులు అర్పించారు. మహిళా దినోత్సవ విశిష్టతను జక్కా శేషమ్మ, అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి షేక్ రెహనాబేగం వివరించారు. సిఐటియు , రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ అధ్యక్షుడు కొండాప్రసాద్ ఐద్వా రూరల్ కార్యదర్శి షేక్ షాహినా బేగం మాట్లాడారు.షేక్ షంషాద్ , యు సుజాత , సంపూర్ణ , ప్రసన్న పర్విన్ ఐద్వా జిల్లా మాజీ కార్యదర్శి పి విజయమ్మ , పద్మమ్మ .బుజ్జమ్మ రిజ్వానా రంగయ్య , షబ్బీర్ మరియు అంగన్వాడి ,ఆశ ,ఐద్వా మున్సిపల్ వర్కర్స్ పాల్గొన్నారు.

**ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో:** ఎపిఇఎఫ్ ఆధ్వర్యం లో నగరంలో జి.వి.కె మెమోరియల్ హాస్పిటల్లో మహిళా నాయకులు కె.సురేఖ,ఏ.శ్రీదేవి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

**జెట్టి శేషారెడ్డి ట్రస్టు కార్యాలయంలో ..** మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం జెట్టి శేషారెడ్డి ట్రస్టు కార్యాల యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు.సిపిఎం సీనియర్ నాయకులు చంద్రా రాజగోపాల్, ట్రస్టు నిర్వాహక సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వక్తలు

అంతర్జాతీయ మహిళా దినో త్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, పలు ప్రభుత్వ రంగ సంస్థల సమన్వయంతో క్రీడల ద్వారా మహిళలు సాధికారత సాధించుటకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలు ఎసి సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో ప్రారం భమైయ్యాయి. బుధవారం నుంచి ఈ నెల 25వ తేది వరకు క్రీడా, యోగా తదితర విభాగాల్లో పోటీలు, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. కమిషనర్ హరిత పాల్గొ న్నారు.

**మల్లయ్య గుంటలో అన్నదానం :**మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐద్వా, డివైఎఫ్ఐ, సిపిఎం శాఖల ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. బుధవారం మల్లయ్య గుంట ప్రాంతంలోని గిరిజన కాలనీ వాసులకు ఆహారం పంపిణీ చేశారు. రూరల్ ఐద్వా సహాయ కార్యదర్శి శంషాద్, నాయ కురాలు రాజేశ్వరమ్మ ,డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి కండె కోటేశ్వరరావు, స్థానిక ఐద్వా సభ్యులు దీపిక, చంద్రకళ ,కుమారి ,బుజ్జమ్మ ,భవాని, జయ, నాగరత్నమ్మ ,గంగమ్మ పాల్గొన్నారు

**రాపూరు** సాది మందిర్‌లో మహిళ దినోత్సవం నిర్వహిం చారు. మార్పు సంస్థ వ్యవస్థాపకులు చిగురుపాటి పవన్ హాజరై మాట్లాడారు.

**వెంకటాచలం :** మండలంలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. గొలగమూడిలోని పూలే బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ కొండలరావు ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విక్రమ సింహపురి విశ్వ విద్యాలయంలో మహిళా విభాగం ఆధ్వర్యంలో బుధవారం, లయన్స్ క్లబ్, నెల్లూరు వారితో కలిసి మహిళా దినోత్సవ వేడుక నిర్వహించారు. విసి ప్రొఫెసర్ జిఎం సుందర వల్లి పాల్గొన్నారు.

**పొదలకూరు :**మహిళా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ఎపిటిఎఫ్ ముఖ్య అజెండా అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎపిటిఎఫ్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

**కందుకూరు :**టిడిపి కార్యాలయంలో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహిచారు. మహిళా మణు లందరికీ మహిళా దినోత్సవ సందర్భంగా నియోజకవర్గ పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తిన చిట్టిబాబు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు దివి సౌభాగ్య శు భాకాంక్షలు తెలిపారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**గుడ్లూరు :**గుడ్లూరులోని అభ్యుదయ హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకి ఘనంగా సన్మాన కార్యక్రమం బుధవారం జరిగింది. యశ్వంత్ సాయి తేజ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పాఠశాలలో పనిచేసే మహి ళలను వారు సన్మానించారు. ప్రిన్సిపల్ కల గారెడ్డి మాట్లాడారు.నాగమణి వెంకటేశ్వరమ్మ, శిరీష పాల్గొన్నారు.



మన్సూర్ భవన్‌లో..

## 'కిమ్స్'లో అంబరాన్నంటిన మహిళా దినోత్సవ వేడుకలు

**నెల్లూరు :** నగరంలోని కిమ్స్ వైద్యశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.గిరినాయుడు, మెడికల్ సూపరింటిండెంట్ ఎవి రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ జె.రంగారావు మాట్లాడారు. ప్రతి నిత్యం మహిళలు ఇంట్లో, విధినిర్వహణలో ఎంతో బాధ్యతాయుతంగా పనిచేస్తుంటారని ప్రశంసించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఇండోర్ గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభను కనపరిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. టి.వి.శివమాల డిజిఎం, సీనియర్ గైనకాలజిస్టు టి.జి లక్ష్మిదుర్గ, న్యూరాలజిస్టు సంఘమిత్ర, వైద్యశాల అడ్మినిస్ట్రేటర్ పి.ప్రతిమ, మైక్రోబయాలజిస్టు కె.దీప్తి, డెర్మటాలజిస్టు బి.మంజీర, న్యూరాలజిస్ట్ డాక్టర్ అభినయ్‌రెడ్డి, డాక్టర్ బి.స్వాతి, వైద్యశాల మేనేజర్ ఎం.సరిత, నర్సింగ్ సూపరింటెండెంట్ వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



## పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి..!

**ప్రజాశక్తి-నెల్లూరు**

పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ 31వ డివిజన్ రామకోటయ్య నగర్ లో ప్రజాసంఘాలు ప్రచార కార్యక్రమం చేపట్టారు. స్థానిక 30వ డివిజన్ నక్క గోపాల్ నగర్ లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ ల గెలుపు కోసం ప్రచారం చేపట్టారు.సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు కండె కోటేశ్వరరావు, శ్రామిక నగర్ ఆటో స్టాండ్ కార్యదర్శి హమీద్ స్టాండ్ సభ్యులు సీనయ్య, కష్ణ ,షబ్బీర్, సాదిక్, అక్బర్ హుస్సేన్, సతీష్ ,హరి భాస్కర్, వెంకీ ,రాజేష్ ,వీరస్వామి, నారాయణ పాల్గొన్నారు. 26 డివిజన్ పరిధిలో వేదాయపాలెం, త్యాగరాజు నగర్ ప్రాంతంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థుల గెలుపును కోరుతూ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు దేవతాటి సంపత్ కుమార్, శాఖ కార్యదర్శి ఎస్‌కె కాలేషా, పులిమి. నరసింహారెడ్డి, డి. శ్రీనివాస్ బాబు, కె. సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. 25వ డివిజన్ లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ ల గెలుపు కోసం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు.కొండాప్రసాద్. శాఖ కార్యదర్శి . బాబు. పార్టీసభ్యులు యశ్వంత్. ప్రసాద్. పాల్గొన్నారు. 11వ డివిజన్ ప్రాంతంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అబ్యర్థుల గెలుపును ఆకాంక్షిస్తూ ప్రజాసంఘాలు, సిఐటియు నాయకులు కత్తి శ్రీనివాసుల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు పి.సూర్యనారాయణ, టి.నారాయణ, శివకుమారి, కత్తి చిన్న, కర్ధం బాబు, ,ఐ శేషయ్య , కొమరగిరి సుబ్బారావు ,పి.సుందర్ ప్రవీణ్, ఆవుల ప్రశాంత్, సుమంత్, సాయి గణేష్ పాల్గొన్నారు. 26 డివిజన్ పరిధిలో వేదాయపాలెం, త్యాగరాజు నగర్ ప్రచారం చేశారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు దేవతాటి సంపత్ కుమార్, శాఖ కార్యదర్శి ఎస్కే కాలేషా, పులిమి. నరసింహారెడ్డి, డి. శ్రీనివాస్ బాబు,సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



కందుకూరులో..

**తోటపల్లి గూడూరు** ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్య ర్థులను గెలిపించాలని యుటి ఎఫ్ జిలా కార్యదర్శి గుడి ద యాకర్, సిపిఎం మండల కా ర్యదర్శి వేగూరు వెంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజాలు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పే డూరు గ్రామంలో ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం చేశారు. పిడిఎఫ్ అభ్యర్థులైన మీగడ వెంకటేశ్వర్ రెడ్డి, బాబురెడ్డిలను గెలిపించాలని కోరారు. నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ వర్కర్స్ ఇ. లక్ష్మ య్య, రాజయ్య, కె. వెంకట శే షయ్య, పడుగుపాడు రైల్వే ముఠా వర్కర్స్ మేర బోయిన వెంకట శేషయ్య, ఎస్. కె. రషీ ద్, సుబ్రమణ్యం, జానా ప్రసా ద్, నాసిన నాగేంద్ర ఉన్నారు.

**కందుకూరు** ఈ నెల 13న జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ జరుగుతున్న ప్రచారంలో భాగంగా బుధవారం కందుకూరు టొబాకో బోర్డ్-27లో బ్యాలెట్ కరపత్రాలను పంపిణీ చేసి ఓటర్లను అభ్యర్థించారు. సిఐటియు నాయకులు జీవీబీకుమార్, సిఐటియు పట్టణ కోశాధికారి వి.శరత్ బాబు, సిఐటియు ఉలవపాడు మండల కార్యదర్శి ఎస్.డి.గౌస్ బాషా, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు డి.యం. రాయుడు,కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) జిల్లా కమిటీ సభ్యులు గుండ్ల తోటి మాధవ మూర్తి ఉన్నారు.పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ బుధవారం స్థానిక బందావనం, స్వరాజ్ నగర్‌లో ప్రచారం చేశారు. సిఐటియు నా యకులు జీవీబీకుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాయుడు పాల్గొన్నారు.



నెల్లూరులో...

## క్రీడలతో మానసికోల్లాసం

**ప్రజాశక్తి-నెల్లూరు**

మహిళలు కుటుంబ వ్యవహారం, విధి నిర్వహణలో తీవ్రమైన మానసిక వత్తిడిలకు గురౌతుంటారని, వాటిని అధిగమించేందుకు, మానసిక ఉల్లాసంతో ఆరోగ్యంగా జీవనం సాగించేందుకు క్రీడా పోటీలు ఎంతో దోహదపడుతాయని కలెక్టర్ సతీమణి కెవిఎన్ కిరణ్మయి చక్రధర్ పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్‌జిఓ భవన్‌లో క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులనుద్ధేశించి ఆమె మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు తమ విధి నిర్వహణ సమయంలో, కుటుంబ వ్యవహారాలతో ఎంతో వత్తిడికి గురౌతుంటారని, అటువంటి వారి కొరకు ఆటవిడుపుగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విశిష్ట అతిధులుగా కమిషనర్ డి.హరిత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా యం.పెంచలయ్య ,డిఆర్‌ఓ సి.వెంకటనారాయణమ్మ ,ఐసిడిఎస్ పిడి కె.సౌజన్య పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నేలకొరిగిన రథం



ప్రజాశక్తి-బిట్రగుంట

కొండబిట్రగుంట బ్రహ్మోత్సవాలలో మంగళవారం రాత్రి రథం పడిపోవడం ప్రమాదవశాత్తు జరిగిన సంఘటన అని కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల రథాన్ని బుధవారం మధ్యాహ్నం రెండు క్రేన్ల సహాయంతో రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో సరి చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు కళ్యాణం జరిగిన అనంతరం రథాన్ని గ్రామంలో తిప్పుతున్న సమయంలో రోడ్డు మలుపు దగ్గర ప్రమాదవశాత్తు రథం పొంగిందని ఇది ఎవరి తప్పిదం నిర్లక్ష్యం కాదని పేర్కొన్నారు. ఆయనతో ఆయన జగదీశ్ రెడ్డి, కావలి డిఎస్‌పి, రూరల్ సిఐ,పోలీస్ సిబ్బంది, అధికారులు, గ్రామస్తులు, ప్రభుత్వ ఉద్యోగ అధికారులు తదితరులున్నారు.

## ఆలయ పాలకమండలి నిర్లక్ష్యం

ప్రజాశక్తి-బిట్రగుంట

కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం రథం పడిపోవటానికి పాలకమండలి నిర్లక్ష్యం కారణమని జనసేన కావలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి అలహరి సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం పడిపోయిన రథాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక మొట్టమొదటి రథం తగులబడిందన్నారు. కావలి నియోజకవర్గంలో ఎంతో ప్రఖ్యాతి కాంచిన కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ రథం, ఆ తరువాత ఎన్నో గుడులలో రథాలను తగులబెట్టి సంగతి అందరికీ తెలుసన్నారు. ఇక్కడ ఎవరో పిచ్చోడు కాల్చాడు అని చెప్పి చేయి దులుపుకొని కొత్తగా రథాన్ని తయారు చేసి, మొట్టమొదటి సారి జరిగిన రథోత్సవంలో రథం పడిపోవడానికి కేవలం పాలకపక్ష నిర్లక్ష్యం అని అన్నారు. ఇది ప్రజల మనోభావాలను, వారి విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా ఉందని, దీనిపై సమగ్ర విచారణ జరిపి, ప్రస్తుతం ఉన్న పాలక మండలి క్షమాపణ చెబుతూ తక్షణం ఈ కమిటీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ రథాన్ని ఆగమ శాస్త్రం ప్రకారం రథానికి మరమత్తులు చేయించని పక్షంలో ఈ ప్రభుత్వం ఆ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆగ్రహానికి గురి కావలసి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట సుబ్బయ్య, బోగోలు మండల అధ్యక్షులు షేక్ నూరిద్దీన్, నాయకులు అళ్ల శ్రీనాథ్, శ్రీనయ్య, అమిరిసెట్టి సుధాకర, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.10వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-కావలి



కావలి పట్టణ వెంగళరావు నగర్లో ఉన్న "సంయుక్త సేవా సంస్థ" కార్యాలయంలో బుధవారం "అంతర్జాతీయ మహిళా దినోత్సవం" సందర్భంగా సంస్థ ద్వారా కుట్టుశిక్షణ, బ్యూటీషియన్ కోర్స్ పొందుతున్న మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కావలి పట్టణం ఇందిరా నగర్లో నివాసం ఉంటున్న కాసింబీ అనే ఒంటరి మహిళకు జీవనోపాధి నిమిత్తం సంస్థ శాశ్వత సభ్యులు రూ.10 వేలు నగదును అందించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సభ్యులు ఎం.ఎ.అజీజ్‌బాబు, ఎం.చంద్రశేఖర్, నేలటూరి శివప్రసాద్ రెడ్డి పాల్గొని నగదు, బహుమతులు అందజేశారు.

## వికలాంగులకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-కలిగిరి



మండలంలోని కృష్ణారెడ్డి పాలెం గ్రామంలో వికలాంగులకు కర్ర చారిటబుల్ ట్రస్ట్ అధినేత సురేష్ రూ.60 వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. ముందుగా గ్రామంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొని రూ.25 వేలు అన్నదానానికి అందజేశారు. అనంతరం గ్రామానికి చెందిన ఉప్పలూరి రామయ్య, జయరాం, చాగంటివెంకటేశ్వర్లు అంగవైకల్యంతో బాధపడుతుండగా ఒక్కొక్కరికి రూ.20 వేలు ఇచ్చారు. కార్యక్రమంలో రావుల మనోజ్, ఉప్పలూరి మాల్యాద్రి, సుతారి మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## పనిముట్లు వితరణ



ప్రజాశక్తి-జలదంకి

మండలంలోని కేశవరం పంచాయతీలోని తిమ్మసముద్రం గ్రామ రైతులైన మండలవు సుబ్బారావు, మహేశ్వరరావులకు కర్ర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కర్ర సురేష్ అందించారు. గ్రామంలో నిరుపేద రైతులు వారికి అవసరమైనప్పుడు సదరు రైతుల నుండి పవర్ స్ప్రేయర్ తీసుకొని వినియోగించుకోగలరని గ్రామస్తులకు తెలియజేశారు. ఇలానే ఏదో గ్రామాలలో అవసరమైనా వారి అభ్యర్థన మేరకు [illegible] లేదా రైతు భరోసా కేంద్రాలలో, రైతులకు పవర్ స్ప్రేయర్ అందిస్తున్నట్లు కర్ర సురేష్ తెలియజేశారు. కార్యక్రమంలో మండలవు సుబ్బారావు (టిడిపి పంచాయతీ అధ్యక్షులు), పట్నం మహేశ్వరరావు, పులుసు సుబ్బారావు, భవానీ మల్లికార్జున, ముగ్గు ప్రసాద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీనివాసులురెడ్డి ఎన్నిక



ప్రజాశక్తి-ఇందుకూరుపేట

వైసిపి రైతు విభాగం నెల్లూరు, తిరుపతి, వైఎస్‌ఆర్ కడప జిల్లాల జోనల్ ఇన్‌చార్జిగా ఇందుకూరుపేట మండల కన్వీనర్, కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మావులూరి శ్రీనివాసులరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని కుడితిపాలెం గ్రామ సర్పంచ్ నాయుడు సురేష్‌తో పాటు పలువురు వైసిపి నేతలు ఆయన స్వగృహం వద్ద కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు మెట్ట వెంకటరామిరెడ్డి, యువజన విభాగం నాయకులు సిగినం రవి, ఎస్‌కె సబ్జాన్, గొల్లపోతు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## భూమిపూజను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-కావలి

జిల్లాలోని పేద మధ్యతరగతి యాదవుల బహుళప్రయోజనంలో భాగంగా 12న జిల్లాలోని గొలగమూడి రోడ్డు కొండాయపాలెంలో నిర్మించ తలపెట్టిన భవన పూజా కార్యక్రమాన్ని యాదవ కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని ప్రతినిధులు కోరారు. బుధవారం మన్నెం గోపాలకృష్ణారెడ్డి కళ్యాణ మండపంలో ఈ అంశంపై సమావేశమయ్యారు. [illegible]

## పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం



కావలిలో...

ప్రజాశక్తి-కావలి

కావలి అరుంధతీయవాడ, కసాయి వీధి, తదితర ప్రాంతాలలో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని బుధవారం డివైఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెద్దల సభలో నిరుద్యోగులు, కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్, ఉపాధ్యాయ, కార్మికవర్గ, ప్రయివేట్, విద్యాసంస్థల లెక్చరర్ల ఉపాధ్యాయుల, తరపున ప్రశ్నించే అభ్యర్థి పిడిఎఫ్ తరపున పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వర రెడ్డికి, ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా పోటీ చేస్తున్న పొక్కిరెడ్డి బాబురెడ్డికి కూడా మొదటి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పసుపులేటి పెంచలయ్య, బోగిశెట్టి కిష్టయ్య, జి.మధుసూదన్ రావు, వై.కృష్ణమోహన్, రమేష్, పసుపులేటి పెంచలనరసింహం, గోచిపాతల ప్రవీణ్‌కుమార్, తదితరులున్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రతి సమస్యపై పోరాడే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజా సంఘ నాయకులు విస్తృత ప్రచారం ముమ్మరం చేశారు. బుధవారం స్థానిక పట్టణంలో పట్టభద్రుల, ఉపాధ్యాయుల అభ్యర్థులను గెలిపించాలని ఓట్లను వారు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ నిర్మూలన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతూ నిర్భయంగా సమస్యలపై గళం విప్పే పిడిఎఫ్ ఎంఎల్‌సి పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లురెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిలకు మొదటి ఓటేసి గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కాకు వెంకటయ్య, ఫర్దిన్ బాషా, వెంకటేశ్వర్లు, తదితర నాయకులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రయివేట్ టీచర్స్ పలు రంగాలలో విధులు నిర్వహిస్తున్న వారి సమస్యలు పరిష్కరించాలంటే పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులను గెలిపించాలని ప్రజా సంఘాల నాయకులు షేక్ సంధాని, వాగాల శ్రీహరి, మోహన్ రెడ్డి బుధవారం ఆత్మకూరు పట్టణంలో పలు ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మేధావులు, విద్యావంతులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, ఎంఎల్‌సి ఎన్నికలలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులు పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లు రెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిలకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

## ఎస్ఐ అండదండలతో దౌర్జన్యాలు

ప్రజాశక్తి-దగదర్తి

మండలంలో ఎస్ఐ అండదండలతో దౌర్జన్యాలు పెరుగుతున్నాయని ఉప్పలపాడు కెవిపిఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండల పరిధిలోని పెద్దపుత్తేడు పంచాయతీలోని రామలింగాపురం గ్రామానికి చెందిన మల్లాల నారాయణ బాబు సంబంధించిన 2.30 సెంట్లు భూమిని ఉప్పలపాడు గ్రామంలో తలారి రవి కౌలుకు తీసుకొని పంటసాగు చేశారని తెలిపారు. రామలింగాపురం చెందిన వెంకయ్య, వెంకటస్వామి, కొండారెడ్డి హరి గ్రామానికి చెందిన మరి కొంతమంది అక్రమంగా పొలంలోకి ప్రవేశించి పంటను కోస్తుండగా ఈ విషయాన్ని చుట్టుపక్కల ఉన్న రైతులు సమాచారం ఇవ్వడంతో వెంటనే పంట పొలంలోకి చేరుకొని వరి కోత యంత్రంతో పొలం కోస్తుండగా వారిని అడ్డుకున్నారన్నారు. దీనికి కారణం దగదర్తి ఎస్ఐ అండదండలతోనే దౌర్జన్యానికి పాల్పడుతున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణ బాబు దగ్గర నుంచి పొలం కౌలుకు తీసుకుని సాగు చేస్తుండగా గ్రామానికి చెందిన వెంకటస్వామి, వెంకయ్య, కొండారెడ్డి హరిబాబు మరికొందరు కులం పేరుతో దూషించారని అప్పట్లో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఇంతవరకు కేసు నమోదు చేయలేదన్నారు. ఈ విషయమై ఎస్‌టి ఎస్‌సి కమిషనర్ దగ్గరకు తీసుకొని వెళ్లినట్లు అప్పుడు కూడా దగదర్తి ఎస్ఐ సుమన్ కమిషనర్ ముందు హాజరయ్యారన్నారు. కమిషనర్‌కు జరిగిన విషయం అంత చెప్పడంతో ఆయన రవిని పొలం సాగు చేసుకుంటాడని, అడ్డుకోవద్దని ఎస్ఐకు చెప్పడంతో అలాగే అని చెప్పి మళ్లీ గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు పంపించి రవిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై రవికి స్వయంగా ఎస్ఐ ఫోన్ చేసి ఏమనుకుంటున్నావు నువ్వు నీ అంత చూస్తాను అంటూ హెచ్చరించారన్నారు. కౌలుకు చేసిన పొలాన్ని రవిని కోసుకోనివ్వకుండా ఎస్ఐ అడ్డుకుంటున్నాడని తెలిపారు. పొలానికి సంబంధించి ప్రతిఫలం దక్కకుంటే తమ కుటుంబ సభ్యులందరమూ పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకుంటామని, అందుకు ఎస్ఐ యే కారణమని వాంగ్మూలం ఇస్తామని రవి తెలియజేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి న్యాయం చేయాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## పలుచోట్ల మహిళా దినోత్సవ వేడుకలు



స్త్రీలు అన్ని రంగాలలో ఎదగాలి - ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్‌బీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

స్త్రీలు, పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ఎదగాలని ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్ బీ పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలో సిపిఎం కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు మండలం ఐద్వా నాయకురాలు షేక్ గుల్జార్ బేగం అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని మహిళలు కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్ బీ, జిల్లా అధ్యక్షురాలు శివకుమారి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వం ప్రగతికి మూలమని వారు అన్నారు. ఇదే నినాదంతో మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి ఏటా జరుపుకుంటున్నామని తెలిపారు. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకోగలిగే నిరంతర జీవనాధారాలు అవకాశాలు తామే నిర్మించుకోగలిగే ఉన్నత స్థితికి చేరుకొని స్త్రీ శక్తి ఎంతో ప్రపంచానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తూ ఉన్నారన్నారు. మహిళలను చిన్న చూడడం నేటికీ జరుగుతూ ఉందని ఈ వివక్షను ఎదురుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహిళలు అన్ని రంగాలలో ఎదగాలన్నారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం మహిళలంతా ఏకమై సమస్యలు పరిష్కారం కోసం కృషి చేద్దామని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎల్ఐసి మహిళా ఉద్యోగులు ఎస్.ప్రవీణ, సౌజన్య, రమాదేవి, లక్ష్మమ్మ, వి.పద్మ, ఎస్.పద్మ, జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి, ప్రజా గాయకుడు గద్దర్ బాబు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామం జాతీయ రహదారి పక్కన ఉన్న ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.రాజారెడ్డి, సీనియర్ అధ్యాపకురాలు కె.శ్రీలక్ష్మి, కె.లక్ష్మి పాల్గొని విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురించి వివరించారు. కార్యక్రమంలో మహిళా అధ్యాపకులందరూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, బీటెక్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని డిఆర్‌డిఎ వెలుగు ఓపిఎం బిడబ్ల్యు సుధాకర్ రావు పాల్గొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ఐకెపి కార్యాలయంలో ఆయన పొదుపు మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, సాంకేతకం, ఆర్థిక, సాంస్కృతిక, కళా, రాజకీయ వంటి రంగాలలో మగవారితో సమానంగా మహిళలు ఉన్నారని ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశ యాప్ గురించి తెలియజేశారు. కుటుంబ వ్యవస్థ బాగుపడాలంటే మహిళల చేతుల్లోనే ఉందని మహిళ తల్లిగా, చెల్లిగా భార్యగా తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తిస్తుందని వారికి ఇవ్వాల్సిన గౌరవాన్ని ప్రాధాన్యతను తప్పక ఇవ్వాలన్నారు. అనంతరం మహిళలకు పలు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మండల సమాఖ్య కార్యదర్శి సునీత, సిసిలు బాల గురవయ్య, హబీబ్, మరియమ్మ, చెన్నకేశవులు, తదితరులున్నారు.



ప్రజాశక్తి-మర్రిపాడు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో మహిళలు ఐద్వా జెండాను ఎగురవేసి మహిళా దినోత్సవాన్ని మండల అధ్యక్ష కార్యదర్శులు శ్యామలమ్మ, మూలి ప్రమీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ లెక్చరర్, మోటివేటర్ భారతి పాల్గొని మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో మహిళలకు గొప్ప స్థానం ఉందని, ఒక తల్లిగా సోదరిగా, భార్యగా, సన్నిహితురాలిగా గొప్ప పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు. వారి జీవితాన్ని తమ కుటుంబం కోసం, సమాజం కోసం, అంకితం చేస్తున్నారని తెలిపారు. అలాంటి స్త్రీమూర్తులం దరిని గౌరవించేలా మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెప్పుకుంటామని, స్త్రీ సంపూర్ణ సాధికారత సాధించడానికి వారు స్వేచ్ఛగా జీవించడానికి సమాజం ప్రభుత్వాలు దృష్టి పెట్టాలన్నారు. పురుషులతో పాటు మహిళలు కూడా అన్ని హక్కులు అధికారాలు సాధించినప్పుడే సంపూర్ణ మహిళలగా ఉంటుందన్నారు. స్త్రీ ఆర్థిక స్వావలంభనతో స్వశక్తిపై నిలబడాలన్న సాధికారిత సాధించాలన్నా చట్ట సభలలో వారికి సంఖ్యాబలం ఉండాలన్నారు. నేడు ఎక్కడో ఒకచోట మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని ప్రభుత్వం వాటిని అరికట్టాలన్నారు. సమాజ సేవలో ఉత్సాహంగా పాల్గొంటున్న మండల స్థాయి మహిళా మణులను యుటిఎఫ్ మండల శాఖ ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవ కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు చలపతి శర్మ, ప్రధాన కార్యదర్శి వి వి శేషులు, రాష్ట్ర సీనియర్ నాయకులు శ్రీహరి, జిల్లా కార్యదర్శి మోహన్ ప్రసాద్, సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య, ఆవాజ్ మండల ఉపాధ్యక్షులు రహమతుల్లా, కార్యదర్శి ఎస్‌డి గౌస్ బాషా, మహిళలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, అక్క చెల్లెమ్మలకు మహిళా దినోత్సవం సందర్భంగా కావలి మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాలరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైసిపి రాష్ట్ర రాజకీయ సలహా కమిటీ సభ్యులు కావలి వంటేరు వేణుగోపాల రెడ్డి ఉదయగిరి, కావలి నియోజకవర్గంలోని అక్కా చెల్లెమ్మలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిజెపి నేత బండారు తిరుపతిరెడ్డిని పరామర్శించారు. బ్రాహ్మణక్రాక అగ్రహారంకు చెందిన బండారు తిరుపతిరెడ్డి తల్లి కొన్ని రోజులు క్రితం పరమదించడం జరిగింది. బుధవారం బ్రాహ్మణక్రాక అగ్రహారంలో తిరుపతిరెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు మెట్టుకూరు ధనంజయరెడ్డి అక్కచెల్లెమ్మ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మెట్టుకూరు ధనంజయ రెడ్డి మాట్లాడుతూ మహిళలు సమాజంలో పురుషులతో సమానంగా గౌరవించబడినప్పుడే సమాజం అన్నీ రంగాలలో అభివద్ధి చెందుతుందని తెలిపారు.

ప్రజాశక్తి-నెల్లూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఎ.పి.టి.ఎఫ్) ఆధ్వర్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలో జి.వి.కె మెమోరియల్ హాస్పిటల్‌లో ఎ.పి.టి.ఎఫ్‌మహిళా నాయకులు కె.సురేఖ, ఏ.శ్రీదేవి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఉపాధ్యక్షులు కె.సురేఖ మాట్లాడుతూ మహిళలు ఎలాంటి వివక్ష తకు గురికాకుండా సమాజంలో స్త్రీ పురుషులకు సమానంగా ఎదగాలని తెలియజేశారు. తదుపరి ఎస్.కె వహీదా భాను, వై.భారతి, రత్నమ్మ, స్నేహలత, వసంత లక్ష్మిలకు 5 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎ.పి.టి.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కె.సురేఖ, రాష్ట్ర మహిళా కౌన్సిలర్ ఏ.శ్రీదేవి, జిల్లా అధ్యక్షులు ఎన్.దశరథ రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్ హజరత్తయ్య, గౌరవ అధ్యక్షులు పి.తిరుపతి రెడ్డి, మాజీ రాష్ట్ర నాయకులు సుధాకర్ రెడ్డి, రంతుజానీ, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కావలి పట్టణంలోని స్థానిక ఏరియా హాస్పిటల్ వద్ద మహిళ సమక్షంలో పవనన్న అన్నంబండి ద్వారా బుధవారం 230రోజు పేదలకు భోజనం అందించారు. కార్యక్రమంలో నాయకులు సిద్ధు, కిషోర్ బాబు, రావినూతల చిన్నా, నాగేంద్రబాబు, మోహిద్, సురేష్, కృష్ణ, వాహిద్, జోషి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా ఎదగాలని వెలుగు ఎపిఎం వెంకమ్మ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వెలుగు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు నాటి నుండి నేటి వరకు వివక్షకు గురవుతున్నారన్నారు. స్త్రీలు, పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలన్నారు. అనంతరం మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సిసిలు పొదుపు మహిళలు పాల్గొన్నారు.

**మెప్మా ఆధ్వర్యంలో...** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురించి మహిళలకు వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.వెంకటేశ్వర్లు, ఎ.తిరుపతమ్మ, జి.లక్ష్మి, టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్, ఎస్ఐ రాజేష్, మెప్మా సిఎం అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కావలి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం కావలి పట్టణ రెడ్‌క్రాస్‌లో మహిళా ఉపాధ్యాయులతో నిర్వహించిన కార్యక్రమంలో కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు, పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా హాజరై మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసే టిడిపిని ఆదరించాలని వారిని కోరారు. మహిళా శక్తి గురించి ఎంత చెప్పినా తక్కువేనని, వారు లేకుంటే జాతి మనుగడే సాగదని తెలిపారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : భారతదేశంలోని మొట్టమొదటిసారిగా టిడిపి మహిళలకు అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చిందని మరే పార్టీ ఇవ్వలేదని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక చెంచలబాబు యాదవ్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవం సందర్భంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ నియోజకవర్గ మహిళతో వీక్షించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు, చెంచలబాబు యాదవ్ మాట్లాడుతూ 1986లో అన్న నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తిలో సగభాగం కల్పించారని దేశంలోని మొట్టమొదటిగా మన రాష్ట్రంలోనే అన్నారు. నారా చంద్రబాబు నాయుడు మహిళలు కుటుంబ ఆర్థిక పరిస్థితులలో వ్యాపారాలలో అత్యున్నత స్థాయిలో మహిళలు ఉండండాలని డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేశారన్నారు. మొట్ట మొదటగా మహిళా స్పీకర్‌ను ప్రతిభ భారతిని నియమించార న్నారు. ఈనాడు మహిళలు అత్యంతస్థాయిలో విమానాలు పైలెట్లు తోలే స్థాయికి చేరారన్నారు. ఈ మధ్యకాలంలో మహిళలు రాకెట్‌లో నింగిలోకి ఎగిరి తిరిగి వచ్చారని గుర్తు చేశారు. ముఖ్యంగా మహిళలు ఏది అనుకున్న సాధించగలరని ఏ ప్రభుత్వమైనా ఎక్కించగలరనుకుంటే దింపగలరని జగన్ ప్రభుత్వం మహిళలపై జరుపుతున్న అరాచక అత్యాచారాలు అన్యాయాలను దృష్టిలో ఉంచుకొని మళ్లీ టిడిపిని గెలిపించుకోనే అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. రాష్ట్ర నియోజకవర్గ అభివృద్ధితో పాటు మహిళలకు అత్యున్నత ప్రాధాన్యత గౌరవం దక్కాలంటే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని పలువురు జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మహిళలకు సన్మాన శాలువాలతో సన్మానం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న, ఎస్‌సిసెల్ జిల్లా అధ్యక్షులు కాకి ప్రసాద్, మైనార్టీ నాయకుల రియాజ్, బొజ్జ నరసింహులు, యువ నాయకులు సంధాని, ఓబుల్ రెడ్డి, రవీంద్రబాబు, మాజీ ఎంపిటిసి కలివెల జ్యోతి, అరుణమ్మ, మహిళలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం ఎస్.రుక్మిణి సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం. కార్యాలయ ప్రాంగణంలో మహిళలకు బుధవారం ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే మహిళలు అంతర్జాతీయ స్థాయిలోనూ ఉన్నత స్థానాల్లో ఉన్నారని, వారి స్ఫూర్తితో మహిళలంతా ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షురాలు కోటేశ్వరమ్మ, మహిళా రైతు సమాఖ్య అధ్యక్షురాలు సుజీవనమ్మ, సీసీలు ఉదయ్, సుకన్య, శ్రీదేవి, మమత, శోభ. వీఓఏలు పాల్గొన్నారు.

గండవరంలో మహిళా దినోత్సవం సందర్భంగా గండవరం జెడ్పి ఉన్నత పాఠశాలలో హిందీ పండిట్ జీ నాగభూషణం ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. అనంతరం పదో తరగతి బాలికలకు పరుగు పందెం పోటీలు నిర్వహించి మొదటి మూడు బహుమతులు గెలుచుకొన్న రేణుక, శ్రీలేఖ, కావ్యలకు హిందీ పండిట్ చేతుల బాయి పూలే తదితర వీర నారీమణులకు హిందీ పండిట్ జి.నాగభూషణం ఆధ్వర్యంలో బాలికలు బుధవారం శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పదో తరగతి బాలికలకు పరుగు పందెం పోటీలు నిర్వహించి మొదటి మూడు. బహుమతులు గెలుచుకొన్న రేణుక. శ్రీలేఖ, కావ్యలకు హిందీ పండిట్ చేతుల మీదుగా బహుమతులందజేశారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని సింగపేట గిరిజన కాలనీలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా, యానాది జిల్లా మహిళా అధ్యక్షురాలు బాపట్ల సత్యవతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశారని గుర్తు చేశారు. స్త్రీల స్వేచ్ఛ కోసం నిరంతరం శ్రమించి హిందూ కోడ్ బిల్లు కోసం తన పదవిని తృణపాయంగా వదులుకున్నారని తెలియజేశారు.



## ఖాదర్‌బీకి ఘన సత్కారం

ప్రజాశక్తి-కావలి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం గుండె మడుగుల దేవదానం మెమో రియల్ హాస్పిటల్‌లో కావలి స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రజావైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు సహకారంతో ప్రియదర్శిని మహిళామండలి వ్యవస్థాపాక అధ్యక్షులు "షేక్ ఖాదర్‌బీ"కి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్ నాయుడు, డాక్టర్ మాలిని దేవి, డాక్టర్ వినయ్ వినోద్‌బాబు, ఖాదర్‌బాషా మాట్లాడారు. కార్యక్రమంలో హ్యాపీ స్వచ్ఛంద సయ్యద్ ఘని బాషా, ఎంపీజే, సంస్థ షేక్.రఫీ అహమ్మద్, హెల్పింగ్ హాండ్స్ వి.ఎం.ఎన్. ఆర్.మాళి, మీ కోసం స్వచ్చేంద సంస్థ రాయపాటి దిలీప్ కుమార్, వాయిస్ అఫ్ ముస్లిం మైనారిటీ మొఘల్ సలీం బేగ్ లోకసత్త మాలకొండారెడ్డి, దివ్యాంగుల రాష్ట్రనాయకులు, టీసీ.మాల్యాద్రి, పరివర్తన సేవా సంస్థ రహిమాన్, గుడ్‌మెన్ చారిటబుల్ ట్రస్ట్ బ్రహ్మయ్య, అబ్దుల్ అలీం, సప్త గిరి సుబ్బారావు, రమేష్, ఎన్.జి.ఒ రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్, ప్రసాదరావు, జహిరాబేగం, నసీర్ అహమ్మద్, ప్రభయ్య, ఆనంద్, తదితరులున్నారు.

## 9 నుంచి ప్రీ పబ్లిక్ పరీక్షలు

ప్రజాశక్తి-ఉదయగిరి : 10వ తరగతి విద్యార్థులకు ప్రీ పబ్లిక్ పరీక్షలను గురువారం నుండి నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ షేక్.మస్తాన్‌వలీ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 9వ తేదీ నుండి 20 వరకు 10వ తరగతి విద్యార్థులకు ప్రీ పబ్లిక్ పరీక్షలు మధ్యాహ్నం 1.30 గంటల నుండి 4.45 గంలల వరకు నిర్వహిస్తామన్నారు. ప్రశ్నా పత్రాలను పరీక్షలు నిర్వహణకు ఒక గంట ముందుగా ఆయా పాఠశాలల హెచ్ఎం మండల విద్యాశాఖ కార్యాలయం నుండి తీసుకుని వెళ్లాలని కోరారు.